క్లుప్తంగా

శ్రీనివాస్‌కు డాక్టరేట్



హసన్‌పర్తి : మండలంలోని అన్నాసాగరం శివారులోని సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్‌ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న కలిమి శ్రీనివాస్ డాక్టరేట్ అందుకున్నాడు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. 'డిజైన్ ఆఫ్ లైట్ వెయిట్ అథెంటికేటెడ్ కీ అగ్రిమెంట్ ప్రోటోకాల్ ఫర్ వైర్‌లెస్ సెన్సార్ నెట్ వర్కింగ్ -5 జీ ఇంటిగ్రేటెడ్ ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్' అంశంపై పరిశోధనా త్మక వ్యాసాన్ని సమర్పించారు. డాక్టర్ కె.సాగర్ పర్యవేక్షణలో పరిశోధనలు సాగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి, ఏట వేణుగోపాలస్వామి, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు శ్రీనివాస్‌ను అభినందించారు.

రేపు ఇంటర్‌లో స్పాట్ కౌన్సెలింగ్

మడికొండ : తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల (సీఓఈ) కళాశాలలో మిగిలి ఉన్న బాలికలు, బాలుర కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ఈ నెల 31న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్స్ బత్తుల కుమారస్వామి, దాసరి ఉమామహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు పదో తరగతి మెమో, ఆదాయ ధ్రువీకరణ తదితర ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని రావాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి 1 గంటల వరకు దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 2 గంటల అనంతరం మెరిట్‌లిస్టు ప్రకటించి కౌన్సెలింగ్ నిర్వహించి సీట్లను కేటాయిస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ : వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెల 30న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. బాలాజీనగర్ జంక్షన్, కాశిబుగ్గ, ఏనుమాముల మార్కెట్ రోడ్, ఆరెపల్లి సబ్‌స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే హనుమకొండలోని పోచమ్మకుంట, కుమార్‌పల్లి, కిషన్‌పుర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు.

సమాచారం ఎవరిని అడగాలి

- బోర్డుపై లేని అధికారుల ఫోన్ నంబర్లు



న్యూశాయంపేట : ప్రతీ అధికార యంత్రాంగంలో పారదర్శకత జవాబుదారితనం తీసుకరావడం కోసం తన దగ్గర ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వం సమాచార హక్కు చట్టం -2005 తీసుకొచ్చింది. ప్రతీ పౌరుడు డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు వీలుగా ఆయా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ప్రతీ కార్యాలయం ఎదురుగా సమాచారం ఇచ్చే అధికారుల పేర్లతో సహా ఫోన్ నంబర్ల బోర్డును ప్రదర్శించాలి. కాగా హనుమకొండ నక్కలగుట్టలోని కార్యనిర్వాహక ఇంజనీర్, నీటిపారుదల శాఖ డివిజన్-2 కార్యాలయంలో సమాచారం అందించే అధికారుల పేర్లు ఉన్నా ఫోన్ నంబర్లు లేకపోవడంతో 'సాక్షి' కెమెరాకు చిక్కాయి.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కుమారస్వామి



మడికొండ: బీసీ సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మడికొండకు చెందిన నార్లగిరి కుమారస్వామిని నియమించినట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామకపత్రం అందజేశారు. కుమారస్వామి మాట్లాడుతూ జిల్లాలోని బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అన్నారు.

విద్యార్థుల వీధి నాటక ప్రదర్శన



విద్యారణ్యపురి : పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం కుమార్‌పల్లి వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అలాగే కూడళ్లలో తెలుగు భాషా ఉపాధ్యాయుడు వల్సపైడి రచించిన పొగాకు వాడొద్దు..తొందరగా పోవద్దు అనే వీధి నాటకాన్ని ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నారు. పొగాకు తినటం, ధూమపానం వలన కలిగే అనర్థాలను వీధినాటకం ద్వారా వివరించారు. జిల్లా కమ్యూనిటీ మొబలైజింగ్ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, హెచ్ఎం జీవీ రామారావు ఉపాధ్యాయులు ఎన్‌సీసీ కేడెట్స్ పాల్గొన్నారు.

మొబైల్ వీడు.. మైదానంలో ఆడు

- కడిపికొండ బ్రిడ్జిపై ఆకట్టుకుంటున్న పెయింటింగ్స్
- వినూత్న రీతిలో చిన్నారులకు అవగాహన

కాజీపేట అర్బన్ : నేటి ఆధునిక యుగంలో ఆండ్రాయిడ్ ఫోన్‌కు అత్తుకుపోయిన చిన్నారులను మొబైల్ వీడు.. మైదానంలో ఆడు అన్న రీతిలో కాజీపేట మండలం కడిపికొండలోని ఆర్వోబీ బ్రిడ్జికి ఇరువైపుల గోడలపై కళాకృతులను ఏర్పాటు చేశారు. బ్రిడ్జిపై కళాకారులు కుంచెతో అద్భుతమైన చిత్రాలనే కాదు భావాన్ని సైతం పలికించే విధంగా కలర్‌ఫుల్ కలర్స్‌తో చిత్రీకరించారు. ఉదయాన్నే లేవగానే ఫోన్‌తో సావాసం చేసే చిన్నారులను స్నేహితుల వైపు మళ్లించి మైదానంలో శారీరక శ్రమతో కూడిన ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని అందించే ఆటలవైపు అడుగు వేసేందుకు చిత్రాలు తోడ్పడుతాయన్నారు. దీంతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శరీరానికి మంచి వ్యాయామం అందించే క్రీడలు ఉన్నాయని తెలిపేందుకు ఈ చిత్రాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి.

వినూత్న రీతిలో నాటి ఆటలు...

నాడు మొబైల్ ఫోన్స్ లేని కాలంలో ఆటవిడుపునకు, కాలక్షేమానికి ఆటలే ముఖ్య భూమిక పోషించేవి. ఇందులో నాడు తమ బలాన్ని తెలుసుకునేందుకు ఒకరిపై నుంచి మరొకరు జంపింగ్, గురి చూడు గులేర్‌తో కొట్టు కంటి చూపునకు సరైన పోటీ, ఎంతెంత దూరం అంత దూరం నేను వస్తానంటూ నాడు నిత్యం ప్రయాణానికి ఉపయోగించే సైకిల్ టైర్లతో ఆట ఆడేవారు. ఆకాశమే హద్దుగా గాలిపటంతో నువ్వా నేనా, అమ్మ మమకారం మట్టి కుండలో వంట, రీచ్ ద టార్గెట్ తీన్‌పత్తర్ ఆట, ఇదేంటి క్రికెట్ మాదిరిగానే ఉంది చిర్రగోని, భారతీయ సంస్కృతి సంప్రదాయానికి తార్కాణంగా నిలిచే శాస్త్రీయ నృత్యాలు వంటి వాటిని నేటి తరానికి పరిచయం చేసేందుకు పెయింటింగ్స్‌తో వినూత్న రీతిలో అవగాహన కల్పించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు శ్రీకారం చుట్టారు. అటుగా ప్రయాణం చేస్తున్న తల్లిదండ్రులతో చిన్నారులు ఓ లుక్ వేస్తూ మమ్మీ..డాడీ ఏంటీ ఆటా అంటూ ఆశ్చర్యాన్ని పలికిస్తూ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.



జంపింగ్



తీన్ పత్తర్



గులేర్‌తో గురి

మొక్కలే మనిషికి ప్రాణాధారం

- ఉద్యానశాఖ అధికారి లక్ష్మారెడ్డి



ఖిలావరంగల్ : మొక్క నాటిన ఉద్యానశాఖ అధికారి లక్ష్మారెడ్డి

ఖిలా వరంగల్: మొక్కలే మనిషికి ప్రాణాధారమని, ఇందుకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవడం మరవద్దని వరంగల్ ఉద్యానశాఖ అధికారి లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం కరీమాబాద్ ఉర్సు బైపాస్ రోడ్డులోని మంకీ ఫుడ్‌కోర్ట్ ప్రాంగణంలో కార్పొరేటర్ మరుపల్లి రవి ఆ ధ్వర్యంలో వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మొక్కలు నాటి మాట్లాడుతూ మొక్కల పెంపకంతో కాలుష్యం మరింత దూరమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుమోహన్ రెడ్డి, గౌ తం, శ్రీకాంత్‌రెడ్డి, స్వాతి, రజిత, సుభాష్, శంకేశి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చెట్లతో కాలుష్యాన్ని అరికట్టవచ్చు

రామన్నపేట : చెట్లను నాటడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ తెలిపారు. నగరంలోని ఏవీవీ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజంగరెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి బాబు

ఎంజీఎం : ఎంజీఎం ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు జీఓ నంబర్ 60 ప్రకారం రూ.15,600 వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి సింగారపు బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంజీఎం ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులతో ప్రధాన గేటు ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కృష్ణ కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్ కార్మికుల శ్రమ దోపిడి చేస్తున్నారని, ప్రభుత్వ జీఓ 60 ప్రకారం రూ.15,600 చెల్లిస్తానని అగ్రిమెంట్ చేసుకొని రూ.11 వేలు మాత్రమే చెల్లిస్తున్నాడని ఆరోపించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్‌కు అందజేశారు. ఎంజీఎం సీఐటీయూ నాయకులు నమిండ్ల సుమ న్, కుమార్, చింతం అశోక్, సమ్మయ్య, భిక్షపతి, రమాదేవి, పుష్ప, మహేందర్, సతీష్, రమేష్, లక్ష్మి, విజయ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



ఎంజీఎం ఆస్పత్రి ప్రధాన గేటు ఎదుట నిరసన ధర్నా చేస్తున్న కార్మికులు

పోరాటాలకు సీపీఎం సిద్ధం

కాజీపేట: కాజీపేట మండల సమగ్ర అభివృద్ధికి సీపీఎం పార్టీ ప్రత్యేక కార్యాచరణతో పోరాటాలకు సిద్ధమవుతుందని పార్టీ సీనియర్ నాయకులు చుక్కయ్య అన్నారు. మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ పూర్తిగా వెనుకబడిపోయిన కాజీపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, మండల బాధ్యులు తొట్టె మల్లేశం, కారు ఉపేందర్, జంపాల రమేష్, సంటి రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలే లక్ష్యంగా నూతన కోర్సులు

కాజీపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, ఉపాధి శిక్షణశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీఐలను అడ్వాన్స్ స్కిల్ సెంటర్స్‌గా మార్చిడి చేశారు. ఇందులో భాగంగా కాజీపేట ప్రభుత్వ ఐటీఐలో సంప్రదాయ కోర్సులను నిర్వహిస్తూనే నూతనంగా మరో ఆరు కోర్సులను అమలు చేయాలని నిర్ణయించారు. మ్యానుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ - ఏడాది, ఇండస్ట్రియల్ రోబోటిక్ డిజిటల్ మ్యానుఫాక్చరింగ్ - ఒక ఏడాది, ఆర్టిజన్ యూసింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్- ఒక ఏడాది, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరీ ఫైయర్, అడ్వాన్స్‌డ్ మెషిన్ టెక్నికల్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ వెహికల్ కోర్సులు రెండేళ్ల చొప్పున శిక్షణ ఇవ్వడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ కోర్సులు కాకుండా అదనంగా 23 షార్ట్‌టర్మ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లా పరిశ్రమలకు కావాల్సిన స్కిల్స్‌ను యువతలో డెవలప్ చేసి ఉపాధి అవకాశాలను అందించనున్నారు.

ప్రజలతో గ్రామపోలీస్ అధికారి సమావేశం

మడికొండ : స్థానిక సీఐ కిషన్ ఆదేశాల మేరకు హెడ్‌కానిస్టేబుల్ జయరాజు ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న గ్రామ పోలీసు అధికారులను సంప్రదించాలని జయరాజు అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో 100 డయల్, ఆన్‌లైన్ మోసాలకు 1930 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి

కాజీపేట అర్బన్ : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలిపారు. డివిజన్ పరిధిలోని న్యూశాయంపేటలో మంగళవారం ఇటీవల హైదరాబాద్‌లో జిల్లాస్థాయిలో బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీల్లో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించిన బాక్సర్ జహీదా తన్వీర్‌ను ఆయన సన్మానించి మాట్లాడారు.

విద్యారణ్యపురి : హైదరాబాద్‌లో ఈనెల 26, 27 తేదీల్లో నిర్వహించిన అండర్-15 బాక్సింగ్ పోటీల్లో హనుమకొండలోని పెట్రోల్‌పంపు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థిని జాహెద్ తన్వీర్ గోల్డ్‌మెడల్ సాధించినట్లు హెడ్మాస్టర్ మోజెస్, పీఈటీ మల్లారెడ్డి మంగళవారం తెలిపారు. తన్వీర్ ఆగస్టు 5 నుంచి నోయిడాలో జరగబోయే జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైందని తెలిపారు.

సన్మానం

హన్మకొండ అర్బన్ : ఆర్టీసీ వరంగల్-1 డిపో బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాంప్రసాద్‌ను అజీజ్‌ఖాన్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, అబూబకర్, సృజన్‌కాంత్, పరమేశ్వర్, రాజు, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సారంగపాణి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

మడికొండ : విద్యార్థులు సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ ఆఫీస్ డాక్టర్ బానోతు సంతోష్ సూచించారు. మంగళవారం మడికొండ శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

నేడు కేడీసీలో అంతర్జాతీయ సదస్సు

విద్యారణ్యపురి : హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 30న అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శ్రీనివాస్, ఆ విభాగం అధిపతి డాక్టర్ ఆలువాల

సంక్షిప్త సమాచారం

సంజీవయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో యూఎస్ఏలోని న్యూయార్క్ నుంచి సీనియర్ సైంటిస్టు చంద్రగోపరాజు వరంగల్ నిట్ బయోటెక్నాలజీ విభాగం ఆచార్యులు డాక్టర్ అమితవ్ బంధు, వరంగల్‌లోని వాసవి హాస్పిటల్స్ సెంటర్ ఫర్ ఫెర్టిలిటీ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ ఎం.వాసవిరెడ్డి పాల్గొంటారని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నాయకులతో మాట్లాడుతున్న డీఎం అర్పిత

హన్మకొండ : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. మంగళవారం హనుమకొండలోని ఆర్టీసీ వరగల్-1 డిపోలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ కమిటీతో డిపో మేనేజర్ పుష్పాల అర్పిత సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డిపోలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను డీఎం అడిగి తెలుసుకున్నారు. డిపో అసిస్టెంట్ మేనేజర్లు సంతోష్, అమల, సూపరింటెండెంట్ మాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన వైద్యవిద్య అవసరం

ఎంజీఎం : జూనియర్ డాక్టర్లకు విలువలతో కూడిన వైద్య విద్య అందించాల్సిన అవసరం ఉందని ఎథిక్స్ కమిటీ సభ్యుడు డాక్టర్ శేషుమాధవ్ అన్నారు. మంగళవారం కేఎంసీ ప్రాంగణంలోని ఎన్ఆర్ఐ హాల్‌లో నేషనల్ మెడికల్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోస్టుగాడ్యుయేట్ విద్యార్థుల కోసం 'ఎథిక్స్ అవేర్‌నెస్ ప్రోగ్రాం'లో భాగంగా గుడ్ క్లీనికల్ ప్రాక్టీస్' 'గుడ్ లాబోరేటరీ ప్రాక్టీస్' అంశాలపై జూనియర్ డాక్టర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషుమాదవ్ మాట్లాడుతూ ఎన్ఎంసీ, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నిబంధనలను పాటిస్తూ మానవత్వంతో కూడిన వైద్యసేవలను సమాజానికి అందించాలని పిలుపునిచ్చారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

విద్యారణ్యపురి: గ్రంథాయాలు విజ్ఞాన బాండాగారాలని ఈ పోటీ ప్రపంచంలో గ్రంథాలయాలను వినియోగించుకోవాలని, పుస్తకపఠనంపై ఆసక్తిని పెంచుకోవాలని పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి విద్యార్థినులకు సూచించారు. మంగళవారం కాలేజీలో గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నూతనంగా కళాశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థినులకు మంగళవారం అవగాహన కల్పించారు.

ఘనంగా సినారె జయంతి వేడుకలు

విద్యారణ్యపురి : హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత దివంగత డాక్టర్ సి.నారాయణరెడ్డి (సినారె) జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినారె చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి అధ్యాపకులు, విద్యార్థినులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్ : శ్రావణ మాసం మొదటి మంగళవారం సందర్భంగా వరంగల్ 41వ డివిజన్ విశ్వనాథ కాలనీలోని శ్రీఅభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి కోటయ్యశర్మ, అర్చకులు ప్రవీణ్‌కుమార్, ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు.

పోగొట్టుకున్న మొబైల్ అందజేత

ఖిలా వరంగల్ : వరంగల్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితుడి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఆచూకీ కనిపెట్టారు. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సురేందర్ మంగళవారం సాయంత్రం జీర్పీ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడికి అందజేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ వస్తువులు దగ్ధం

కాజీపేట : 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో పలు 25 ఇళ్లలో ఎలక్ట్రికల్ వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. మధ్యాహ్నం వేళ ఆన్‌లో ఉన్న ఇళ్లలోని ఎలక్ట్రికల్ వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధితులు అధికారులకు ఫిర్యాదు చేయగా ప్రమదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నారు.

రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎన్‌సీసీ కేడెట్స్ ఎంపిక

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో ఎన్‌సీసీ పదో తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో క్యాంపు కొనసాగుతోంది. మంగళవారం కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై పర్యవేక్షణలో ఎన్‌సీసీ కేడెట్స్‌కు యోగాసనాలు, ఫిజికల్ ఫిట్‌నెస్, డ్రిల్లు, ప్రత్యేకమైన కల్చర్‌లో శిక్షణ ఇచ్చారు. ఈ క్యాంపులో శిక్షణ పొంది ప్రతిభ కనపర్చిన వారిలో వచ్చే ఏడాది జనవరి 26న రిపబ్లిక్ డే పరేడ్‌కు వరంగల్ గ్రూప్ ఎన్‌సీసీ కేడెట్స్‌ను ఎంపిక చేసినట్లు రామదురై తెలిపారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు

విద్యారణ్యపురి : విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా కఠినచర్యలు ఉంటాయని హనుమకొండ ఎస్సై పరుశరాములు అన్నారు. మంగళవారం కాకతీయ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధక కమిటీ ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిరోధకతపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రజనీలత, తదితరులు పాల్గొన్నారు.

విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు

- చదువుతోనే సమాజాభివృద్ధి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

హసన్‌పర్తి: విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు అన్నారు. జిల్లాలో పీఎంశ్రీ పాఠశాలగా హసన్‌పర్తి జెడ్పీ బాలికల స్కూల్ ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాలలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను పారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ ల్యాబ్‌కు కావాల్సిన అధునాతన సదుపాయాలు సమకూరుస్తానన్నారు. జిల్లాలో హసన్‌పర్తి బాలికల స్కూల్ ఎంపీశ్రీ పాఠశాలగా ఎంపిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. పాఠశాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి అండర్ -14 సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన వైష్ణవిని శాలువతో అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, దేవస్థాన చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు వీసం సురేందర్ రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ జన్ను రవీందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- టీఎస్ ఆర్‌డీసీ స్టేట్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్



రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న శ్రీనివాస్, కార్పొరేటర్ కుమారస్వామి

ఖిలా వరంగల్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒక రక్తం చుక్క నిండు ప్రాణాన్ని నిలబెడుతోందని టీఎస్ ఆర్‌డీసీ స్టేట్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి అన్నారు. మంగళవారం డివిజన్‌లోని శివనగర్‌లో సామాజిక వేత్త మేరుగు అశోక్ ఆధ్వర్యంలో గడ్డం రవి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వారు హాజరై నిరుపేద వికలాంగుడికి డబ్బా అందజేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం మించిన దానం మరోటి లేదన్నారు. అశోక్ పుట్టిన రోజు సందర్భంగా నిరుపేద వికలాంగుడికి రూ.లక్ష విలువ చేసే డబ్బాతో పాటు వ్యాపారానికి చేయూతవ్వడం అభినందనీయమని అన్నారు. అనంతరం రక్తదాతలకు మెమోంటోలు, రక్తదాన ధ్రువీకరణ పత్రాలు అందజేసి అభినందించారు. మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఆరోగ్యవంతులైన యువత నుంచి సుమారు 130 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో గడ్డం రవి, శివ, హెచ్ఎం నరేంద్రచారి, కృష్ణ, అజయ్, అఖిల్, కుమార్, సతీష్, శ్రీనివాస్, ప్రమోద్, రాజేష్, ఆనంద్, వేణు, మహేష్, తదితరులు పాల్గొన్నారు

'భద్రకాళి'కి సారె సమర్పించిన భక్తులు



అమ్మవారికి సారె సమర్పిస్తున్న భక్తులు

హన్మకొండ కల్చరల్ : మహబూబాబాద్‌కు చెందిన శ్రీలక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ సౌజన్యంతో భక్తులు భద్రకాళి అమ్మవారికి సారెను సమర్పించారు. మంగళవారం ఉదయం ట్రస్ట్ అధ్యక్షుడు బి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ రత్నాహోటల్ నుంచి 300 మంది భక్తులు ర్యాలీగా బయలుదేరి భద్రకాళి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈఓ శేషుభారతి, అర్చకులు భద్రకాళి శేషు, ధర్మకర్తల మండలి చైర్మన్ డాక్టర్ బండారు శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు స్వాగతించారు. అనంతరం భక్తులు అమ్మవారికి చీర, సారె, 51 రకాల స్వీట్లు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు వీరన్న, శ్రవణ్‌కుమార్, పూర్ణచందర్, క్రాంతి, సతీష్, మయూరి, స్రవంతి, సుగుణ, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పీసీసీ కార్యదర్శి భట్టి శ్రీనివాస్, భార్గవి దంపతులు, కార్పొరేటర్లు చాడ స్వాతిరెడ్డి, విజయలక్ష్మి సురేందర్, శ్రీలక్ష్మి సేవా సమితి కార్యదర్శి ప్రేమలత, వైస్‌ప్రెసిడెంట్ నాగజ్యోతి, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సీటీజీ సొసైటీ ఆవిర్భావ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నిర్వాహకురాలు రాణిరెడ్డి

హన్మకొండ కల్చరల్ : వరంగల్ సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ సొసైటీ (సీటీజీ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సొసైటీ వ్యవస్థాపకులు శ్రీనివాస్ హర్కార, కో ఫౌండర్ సరోజ ఆధ్వర్యంలో సభ్యులు ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వాహకురాలు కేతి పెల్లి రాణిరెడ్డి నివాస ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో సభ్యులు పాల్గొని కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మిద్దెతోటల ప్రాముఖ్యత, ఆర్గానిక్ పంట లు, వాటి నిర్వహణ గురించి సలహాలు, సూచనలు చేశారు. వరంగల్‌లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మందిని సీటీజీ సొసైటీలో చేర్పించాలని అన్నారు. రమ, రజనీ, తరుణ్, కీర్తన, విష్ణుప్రియ పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో సెయింట్ పీటర్స్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మత్యాస్‌రెడ్డి, డైరెక్టర్ సునీతా రెడ్డి

హన్మకొండ : ఇంటర్నేషనల్ టైగర్స్ డే సందర్భంగా కాకతీయ జియాలజికల్ పార్క్‌లో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో హనుమకొండ హౌజింగ్ బోర్డు కాలనీలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం నిర్వహించిన ఈ పోటీల్లో జూనియర్ విభాగంలో విద్యార్థిని శ్రీకృతి ప్రథమ బహుమతి, బి.జాహ్నవి ద్వితీయ బహుమతి, బి.ఆరాధ్య తృతీయ బహుమతి గెలుచుకున్నారు. జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ కె.కృష్ణమాచార్య విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది రవికుమార్, బి.మయూరి పాల్గొన్నారు. కాగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, డ్రాయింగ్ టీచర్ రాపోలు శ్రీనివాస్‌ను స్కూల్ ప్రిన్సిపాల్ గోపు మత్యాస్‌రెడ్డి, డైరెక్టర్ గోపు సునీత రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

సంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి



దామోదర్‌ను సన్మానిస్తున్న బీవీపీ బాధ్యులు

విద్యారణ్యపురి : దేశంలోని సంస్కృతి, సంప్రదాయలను పరిరక్షించటమే ధ్యేయంగా భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) కృషి చేస్తుందని బీవీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి.సుధీర్‌కుమార్ అన్నారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ సమీపంలోని పయనీర్ పబ్లిక్‌స్కూల్‌లో నిర్వహించిన బీవీపీ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీవీపీ ఒక స్వచ్ఛంద సంస్థగానే కొనసాగుతూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా బృంద గీతాల పోటీలను కూడా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. సదస్సులో ఇటీవలనే తూర్పు తెలంగాణ బీవీపీ కోఆర్డినేటర్‌గా నియమితులైన కే యూ ఇంగ్లీష్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ దామోదర్‌ను బీవీపీ బాధ్యులు ఘనంగా సన్మానించారు. బీవీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ, వెంకటరెడ్డి, గోవిందరాజు, రామారావు, దామోదర్, కమలామనోహర్, హడప్సా జిల్లా అధ్యక్షుడు టి.బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో ఇటీవల ఉద్యోగవిరమణ పొందిన, పదోన్నతులు పొందిన మైనార్టీ ఉద్యోగులను కేయూ మైనార్టీ ఉద్యోగుల సంఘం బాధ్యులు డాక్టర్ మహ్మద్ ఆసిం ఇక్బాల్, మహ్మద్ ఆజం ఇతర బాధ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇటీవలే డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొందిన మహ్మద్ హబీబుద్దీన్, ఉద్యోగ విరమణ పొందిన మహ్మద్ షుకూర్‌ను, మహ్మద్ సిరాజ్‌లను అలాగే ఇటీవల ఉద్యోగసంఘం ఎన్నికల్లో విజయం సాధించిన మహ్మద్ యూనస్‌ను, వలీపాషాలను సన్మానించారు.